మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## జయంతోత్సవ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల24 నుంచి ప్రారంభం కానున్న సిద్దివినాయక 223వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం మంత్రి హరీష్‌రావు జయంతోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. హైద్రాబాద్‌లోని తన నివాస గృహంలో ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించేందుకు ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి నర్సింలు, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్‌లతో కలిసి మంత్రి నివాసానికి వెళ్లగా మంత్రి జయంతోత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అందుకు తనవంతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చినట్లు పేర్కొన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు మహ్మద్ తన్వీర్, మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, విజయమోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వద్దెనగూడ తండాను సందర్శించిన డిపిఓ



వద్దెనగూడ తండాను సందర్శించిన డిపిఓ సురేష్‌మోహన్

**కంది, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని వద్దెనగూడ తండాను జిల్లా పంచాయితీ అధికారి సురేష్‌మోహన్ గురువారం సందర్శించారు. గ్రామానికి చేరుకున్న డిపిఓ గ్రామంలోని పల్లె ప్రగతి వనం, టికెపిలను ప్రత్యేకంగా పరిశీలించారు. తండాలో కలియ తిరుగుతూ తండాలో కల్పించిన సౌక ర్యాల ను పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం, టికెపిలలో క్రమ పద్ధతిలో మొక్కల నాటకాన్ని గమనించిన డిపిఓ బాధ్యులను అభినందించారు. గ్రామంలోని ప్రతి వాడ పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత అధికా రులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల పంచాయితీ అధికారి మహేందర్‌రెడ్డి ఉన్నారు.



పోలీసుల అదుపులో డ్రగ్స్ సరఫరా చేస్తున్న వ్యక్తి దృశ్యం

## మద్యం బాటిళ్లు..డ్రగ్స్ పట్టివేత

**-ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అశోక్‌కుమార్**

**సంగారెడ్డి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను, డ్రగ్స్‌ను ఎక్సైజ్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం అశోక్‌కుమార్ కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని చిరాగ్‌పల్లి చెక్‌పోస్టు వద్ద (జాతీయ రహదారిపై)బుధవారం రాత్రికి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో గోవా నుంచి హైద్రాబాద్ వైపు వెళుతున్న ట్రావెల్స్‌ను తనికీ చేయగా 28 మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. అదే సమయం లో అటుగా వస్తున్న కారును తనిఖీ చేయగా 1.5 గ్రాముల సింథటికన డ్రగ్స్ పాకెట్లను స్వాధీనం చేసుకున్నామని అశోక్‌కుమార్ పేర్కొన్నారు. డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. తనిఖీల్లో ఎక్సైజ్ సిఐ డి సాయన్న, కృష్ణప్రసాద్, పృథ్వీరాజ్, వెంకటేశ్వర్‌రెడ్డి, రమేష్, శాంతలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కేతకి ఆలయాన్ని దర్శించుకున్న జేఏసి అధ్యక్షులు



కేతకి ఆలయాన్ని సందర్శించిన చంద్రశేఖర్ శర్మ దృశ్యం

**ఝరాసంగం, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి వారి ఆలయాన్ని గురువారం రాష్ట్ర ఐక్య కార్యాచరణ అర్చక జేఏసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖర్ శర్మ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకుని ఆలయ ఆవరణలోని అమృత గుండంలో పాదప్రక్షాళన చేసుకున్న చంద్రశేఖర్ శర్మకు ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో జంగమ స్వాములు మంత్రాలు వల్లిస్తుండగా చంద్రశేఖర్‌శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న చంద్రశేఖర్ శర్మను ఆలయ జంగములు ఆశీర్వచనాలు అందచేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో శర్మను పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు దిలీప్ జ్యోషి, హరి కిషన్, బసయ్యస్వామి సంగయ్యస్వామి, శికుమార్, సిద్దప్ప, సంగయ్య, వీరేశం స్వామి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కోర్సుల్లో శిక్షణకై దరఖాస్తులు ఆహ్వానం

**మెదక్ అర్బన్, డిసెంబర్22 ప్రభాతవార్త:** స్థానిక మార్కెట్ రోడ్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రం నందు ఫ్యాషన్ డిజైనింగ్ అండ్ జర్దోషి, మొబైల్ సర్వీసింగ్ అండ్ రిపేర్, సీసీ టీవీ రిపేర్ అండ్ అమరిక కోర్సుల నందు 3 నెలల కాలానికి శిక్షణకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రం ప్రారంభమైనప్పటి నుండి ఇది మూడవ బ్యాచ్ అని, ఈ బ్యాచ్‌లో ఖాళీ ఉన్న సీట్ల భర్తికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఇందులో 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. అదేవిధంగా మొబైల్ సర్వీసింగ్ నందు 15 సీట్లు, సీసీ టీవీ రిపేర్ నందు 10 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఇందుకు 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు అర్హులని ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు మూడు నెలల శిక్షణా కాలానికి 1500 రూపాయలు కోర్సు ఫీజు చెల్లించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 24న సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి విక్షణ ఇచ్చి పూర్తి చేసిన పిదప పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ పరంగా సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని నాగరాజ్ పేర్కొన్నారు. వివరాలకు 9147344440 లేదా 9493594388 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన సూచించారు.

## నేడు సిద్దిపేటలో బిఆర్‌ఎస్ పార్టీ తలపెట్టిన రైతు దీక్షను విజయవంతం చేద్దాం

**మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక, అక్బర్‌పేటభూంపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగంపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కక్షపూరిత చర్యలను, అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్ర బిఆర్‌ఎస్ పార్టీ పిలుపు మేరకు నేడు ఉద యం 9:30 లకు సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం వద్ద రైతు ధర్నా నిర్వహించడం జరుగుతుందని, ఈ దీక్షకు జిల్లా నుండి రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా మంత్రి హరీష్ రావు, మరియు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేడు సిద్దిపేటలో తలపెట్టిన నిరసన గళం ఢిల్లీకి వినిపించేలాగా ఉండాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేసే చట్టాలను, విధానాల వల్ల రైతులు ఆందోళనకు గురౌతున్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుంటే కేంద్రంలో బిజెపి రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడు తుందన్నారు. రైతు వ్యతిరేక విధానాలను కేంద్రం వెనక్కి తీసుకునేంత వరకు సిఎం కేసిఆర్‌తో కలసి ఉద్యమి ద్దమన్నారు.

## నేడు హద్నూర్‌లో జాతీయ రైతు దినోత్సవం

**న్యాల్‌కల్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఈ నెల 23వ తారీఖున మండలంలోని హద్నూర్ గ్రామంలోని రైతు వేదికలో జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హద్నూర్ క్లస్టర్ ఏఇఓ సాయిలు తెలిపారు. ఉదయం 9.45గంటలకు ప్రారంభం అయ్యే కార్యక్రమానికి మండంలోని బసంత్‌పూర్ గ్రామంలోని వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో చేరుకుని శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల వివరించే సూచనలూ పాటిస్తూ పంటల సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్దతులపై అవగాహన పొందాలని రైతులకు సూచించారు. ఇదిలా ఉండగా ఈ నెల 28వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతు బంధు డబ్బులను బ్యాంక్ ఖాతాలకు పంపనుందని, అయితే రైతులు తమ బ్యాంక్ వివరాలను మార్చుకోవాలను కునే రైతులు, కొత్తగా పట్టాదారులుగా చేరిన రైతుల తమ బ్యాంక్ ఖాతా వివరాలను రైతు వేదిక వద్ద అందచేయాలని ఏఇఓ సాయిలు సూచించారు. సూచించారు.

# విద్యారంగానికి ప్రభుత్వం అధిక నిధులు

## గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



గురుకుల పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

**సిర్గాపూర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో నూతనంగా గిరిజన గురుకుల బాలికల పాఠశాల భవనాన్ని మంత్రి సత్యవతి రాథోడ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునేందుకు మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. గిరిజనులు చదువుకునేందుకు ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.1.20 లక్షలు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం ఉచితంగా విద్యార్థులను చదువుకునేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు సంవత్సరానికి బట్టలు, కాస్మోటిక్ డబ్బులు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. విద్యార్థినీలు నూతన భవనం నిర్మించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని అన్నారు. గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు ప్రజలు లంబాడి వేషదారణతో నృత్యాలతో స్వాగతం పలికారు. పాఠశాల విద్యార్థులు గౌరవ వందనం చేసి కవాతు ద్వారా ప్రారంభోత్సవ స్థలానికి చేరుకున్నారు. విద్యార్థులతో లంబాడి నృత్యంలో మంత్రి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో గతంలో విద్యార్థులు చదువుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఉండేవని అన్నారు. గతంలో నారాయణఖేడ్ నియోకవర్గంలో రెండు గురుకుల పాఠశాలలు మాత్రమే ఉండేవని ఆయన అన్నారు. తెరాస ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత మన ముఖ్యమంత్రి కేసిఆర్ నారాయణఖేడ్ నియోజకవర్గానికి బీసీ, మైనార్టీ, ఎస్సీ పది గురుకుల హాస్టళ్లు ఏర్పాటు చేయించరన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో అన్ని గ్రామాలకు సీసీ బిటి రోడ్లు అన్ని వసతులు ఏర్పాటు చేసిన ఘనత తెరాస ప్రభుత్వానిదే అన్నారు. గతంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలో గిరిజనులకు పంచాయతీలు లేక పోవడంతో ఎన్నో ఇబ్బందులు పడేవారని అన్నారు. తెరాస ప్రభుత్వం వచ్చిన ఖేడ్ నియోజకవర్గానికి 54 గిరిజన తండాలు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి, నాగల్‌గిద్దా జడ్పీటీసీ రాజు రాథోడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు ప్రయాగ్ భాయి మాదవరావు, ఎంపీటీసీ బీరప్ప, సర్పంచ్ స్వప్న శంకరయ్యస్వామి, మండల తెరాస అధ్యక్షులు సంజీవరావు, సిర్గాపూర్ మండల ఆయా శాఖల అధికారులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, మరియు సిబ్బంది, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

## ప్రజల భద్రత కొరకే కమ్యూనిటి కనెక్ట్ ప్రోగ్రాం

**-మెదక్ రూరల్ సీఐ విజయ్ కుమార్**

**కొల్చారం, డిసెంబర్22 ప్రభాతవార్త:** ప్రజల భద్రత కొరకే కమ్యూనిటి కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని మెదక్ రూరల్ సీఐ విజయ్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం 5.00 గంటల నుండి 8.30 గంటల వరకు మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని ఇందిరా కాలనీలో కమ్యూనిటి కనెక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ రూరల్ సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నలుగురు ఎస్ఐలు, 44 మంది పోలీసు సిబ్బందితో సమారు 80 ఇళ్లను, 150 మంది వ్యక్తులను, ద్విచక్ర వాహనాలను, అనుమానితులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా తగిన పత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలు, 7 నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మెదక్ రూరల్ సీఐ విజయ్ మాట్లాడుతూ పోలీసులు ఎల్లప్పుడు ప్రజలకు సహాయంగా ఉంటూ ప్రజల వెన్నంటే ఉంటారని, ప్రజలు చట్టానికి లోబడి తమ పనులు చేసుకోవాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం కలిగించేందుకు వారికి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ప్రజల సహకారంతో నిర్వహించడం జరిగిందని, ఇలాంటి కార్యక్రమాల వల్ల అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉంటాయన్నారు. ఇళ్లల్లో కిరాయికి ఇచ్చేవారి పూర్తి వివరాలు ఇంటి యజమాని తీసుకోవాలని, వారి గుర్తింపు కార్డులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. తాము నివసించే ప్రదేశాలలో అనుమానంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100కి గానీ దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి తెలియజేస్తే వెంటనే చర్యలు చేపడతారని తెలిపారు. ఈ రోజు పట్టుకున్న వాహనాలను యజమానులు వాటికి సంబంధించిన పత్రాలు చూపించిన తరువా తిరిగి వారి వాహనాలను వారికే అప్పగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సార శ్రీనివాస్‌గౌడ్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



నూతన విద్యుత్ ఫీడర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, డిసెంబర్22 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడ్డ మాసాయిపేట మండలాన్ని అన్ని హంగులతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన మాసాయిపేటతో పాటు కొప్పులపల్లి గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాసాయిపేటలో నూతన విద్యుత్ ఫీడర్‌ను ఏబీ స్విచ్ ఆన్ చేసి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే రూ.33 లక్షల వ్యయంతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన పీఏసీఎస్ గోదాంను ప్రారంభించారు. అనంతరం యాదవ, మైనార్టీ, మత్స్యకార తదితర కమ్యూనిటీ హాళ్లకు శంకుస్థాపనలు నిర్వహించారు. అలాగే వైకుంఠధామాన్ని ప్రారంభించారు. నలుగురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కొప్పులపల్లిలో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ఆ నిధులతో గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుందని, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతుభీమా లాంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ అనంతరెడ్డి, ఎంపీటీసీలు నవనీత శ్రీనివాస్, సోని శ్రీనివాస్, కిష్టారెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాసాయిపేట సర్పంచి మధుసూదన్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, మురళి, నర్సింలు, సిద్ధిరాములుగౌడ్, నరసింహారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మొదటి రోజు విజయవంతంగా ముగిసిన ఈవెంట్స్

**- 582 మంది అభ్యర్థులకు గానూ 451 మంది హాజరు**
**- హాజరు కానీ 131 మంది**
**- 227 ఉత్తీర్ణత సాధించగా 224 మంది వెనుదిరిగారు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో మొదటి రోజు నిర్వహించిన పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగుల అభ్యర్థుల దేహదారుధ్య(ఈవెంట్స్) పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. ఈవెంట్స్‌ను సీపీ శ్వేత జెండా ఊపి ప్రారంభించారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు పారదర్శకంగా ఈవెంట్స్ నిర్వహించారు. మొదటి రోజు 582 మంది అభ్యర్థులకు 451 మంది అభ్యర్థులు ఈవెంట్స్‌కు హాజరయ్యారు. 227 మంది అభ్యర్థులు ఈవెంట్స్‌లో ఉత్తీర్ణత సాధించారు. 224 మంది అభ్యర్థులు వివిధ విభాగాలలో విఫలం చెంది వెనుదిరిగారు. 131 మంది అభ్యర్థులు ఈవెంట్స్‌కు హాజరు కాలేదు. ఉదయం 5 గంటలకే అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించి బయోమెట్రిక్(వేలిముద్రలు), రిస్ట్ బ్యాండ్, అర్ఎఫ్ఐడి తీసుకున్న అనంతరం 1600 మీటర్ల పరుగు పందెం, ఎత్తు కొలిచిన తర్వాత అందులో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులను లాంగ్ జంప్, షాట్‌పుట్ నిర్వహించారు. ఈవెంట్స్ హాజరైన అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సీపీ శ్వేత నేతృత్వంలో పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు సందెపొగు మహేందర్, దేవరెడ్డి, రామచంద్రరావు, దరణికుమార్, జానకీరామ్‌రెడ్డి, రవికుమార్, రామకృష్ణ, దుర్గ పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా నిర్మాణాలు చేపట్టిన పాఠశాలలను వచ్చే జనవరి మొదటి వారంలో ప్రారంభం చేయాలని మంత్రి హరీష్‌రావు ఖచ్చితమైన అదేశాలు ఇచ్చారని అదే లక్ష్యంతో అధికారులు త్వరగా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం అయన మన ఊరు మన బడి పథకంలో కేటాయించిన సిద్దిపేట నియోజకవర్గం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్‌లు, ఎంఈవోలు, ఎంపిడిఓలు,ఎంపిఓలు, ఇంజ నీరింగ్ అధికారులు, సర్పంచ్‌లతో మండలాల వారిగా సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించే పాఠశాలలో చేపట్టే పనులను నాణ్యతతో తర్వగా పూర్తి చేసి జనవరి మొదటి వారంలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. నంగునూర్ మండలంలో పనులు తర్వగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను పల్లె ప్రగతి కార్యక్రమంలో చేపట్టాలని సర్పంచ్‌లకు సూచించారు. ఎంపిడిఓ, ఎంపిఓలు ఈజీఎస్ పనులపై పర్యవేక్షణ చేయాలన్నారు. పనులు పూర్తి చేసే వరకు సమీక్షాలు నిర్వహిస్తానని మళ్లి సమీక్షా సమావేశం నిర్వహించేలోపు పనుల్లో వేగం పెంచి పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. కార్యక్రమంలో అధికారులు గోపాల్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల గైర్హాజర్‌పై మండిపడ్డ ప్రజాప్రతినిధులు

**-ఆసుపత్రి సూపరింటెండెంట్ తీరు మార్చుకోవాలి**

**-సమావేశంలో జడ్పీవైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి**



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీవైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి



అధికారుల తీరుపై ప్రశ్నిస్తున్న సర్పంచ్

**హుస్నాబాద్,డిసెంబరు22,ప్రభాతవార్త:** ఆయా గ్రామాల్లో సమస్యలను సభ దృష్టికి తెచ్చి పరిష్కారానికి పాటు పడే వీలున్న సభకు నాలుగు ఏళ్ళ కాలంలో మండల సర్వసభ్యసమావేశాలు నిర్వహిస్తున్న ఏ ఒక్క సమావేశానికి తహసీల్ అధికారి హాజరు కాకపోవడంపై ప్రజాప్రతినిధులు తీవ్రంగా మండిపడ్డారు.గురువారం హుస్నాబాద్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు లకావత్ మానస సుభాష్ అధ్యక్షతన నిర్వహించగా సమావేశానికి జడ్పీవైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ తహసీల్ అధికారులకు ఇది సబబు కాదని ఆయా గ్రామాల్లో భూములకు సంబంధించిన వివాదాలు సమస్యలు ఉంటాయని అలాగే రేషన్ సమస్య లాంటి సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుందని గ్రహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పందిల్ల సర్పంచ్ తోడేటి రమేష్,రాములపల్లి సర్పంచ్ గంగం మదన్‌మోహన్‌రెడ్డిలు ఆరోపించారు. సమీక్ష సమావేశంలో పాల్గొనకపోతే సమస్య ఎలా పరిష్కారం అవుతుందని ప్రశ్నించారు.అనంతరం అజెండా ప్రకారంగావ్యవసాయశాఖ విషయంలో సభ్యులు వ్యవసాయశాఖ అధికారుల తీరుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.రైతులకు అందాల్సిన సంక్షేమపథకాలు అధికారుల నిర్లక్ష్యం మూలంగా అందడం లేదని భగ్గుమన్నారు.ఒక పందిల్ల గ్రామంలోనే ఇప్పటివరకు 100వరకు పైగా రైతాంగానికి ఈకెవైసి చేయలేదని అధికారులను ప్రజాప్రతినిధులు నిలదీసారు, అధికారులు తమకు సహకరిస్తూ గ్రామాల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని అయితేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ విషయంపై ఏవో నాగరాజు మాట్లాడుతూ ఒక కార్యాచరణ రూపొందించి త్వరలోనే మండలంలోని గ్రామాల వారిగా సమీక్షలు చేస్తామని చెప్పారు.ఈ సమావేశాల్లో ప్రధానంగా ప్రభుత్వం రైతాంగంపై దృష్టిసారించి లాభాల బాట నడిచేలా అయిల్‌పాంసాగుపై అవగాహన కల్పించాలని రాజారెడ్డి అధికారులకు వివరించారు.సమావేశంలోనే రాజారెడ్డి హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి తీరుపై మండిపడుతూ తీరు మార్చుకోవాలని హితవు చెప్పారు.మంత్రి హరీష్‌రావు హుస్నాబాద్‌కు వచ్చి ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించిన కొద్ది గంటల్లోనే గదికి తాళం వేయడంపై తీవ్రంగా మండిపడ్డారు.మంత్రి హరీష్‌రావు మండిపాటుతో ఈ డయాలసిస్ సెంటర్ ప్రారంభమైందని ఈ ప్రాంతంలో ఉన్న రోగులు ఈ అవకాశంతో పాటు 56 రకాల రక్త పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇక ప్రజా ప్రతినిధులకు కనీస మర్యాద ఇవ్వని ఆసుపత్రి సూపరిండెంట్‌తీరుతో పాటు సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు జారీ చేసి కలెక్టర్ దృష్టికి తీసుకెల్లి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం హుస్నాబాద్‌కు 100 పడకల హాస్పత్రితో పాటు మాతశిశు ఆసుపత్రిని మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావుకు సభద్వార కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపిపి లకావత్ మానససుభాష్ మాట్లాడుతూ అధికారులు,నియకులు సమన్వయంతో పనిచేయాలని,ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తమను సంప్రదించాలన్నారు.అనంతరం ఈజిఎస్ ద్వార రాష్ట్రంలోని రైతులు నిర్మించుకున్న కల్లాల డబ్బును రికవరి చేయాలని కేంద్రం అంటుందని దానిని విరమించుకోవాలని ప్రజా ప్రతినిధులతో కలసి తహశీల్ సిబ్బందికి జడ్పీవైస్ చైర్మెన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సమావేశంలో ఎంపిడివో కుమారస్వామి వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గణిత మేళాను తిలకిస్తున్న దృశ్యం

## ఘనంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవం

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గణిత మేళాను ఏర్పాటుచేశారు. ఈ మేళాలో విద్యార్థులు తయారుచేసిన గణిత ఆకృతులను ప్రదర్శించారు. ఈ మేళాను తిలకించడానికి ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు తరలి వచ్చారు. వివిధ రకాల గణిత ఆకృతులను తయారు చేసిన విద్యార్థులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, ఉపాధ్యాయులు సుధీర్, గోపాల్ పాల్గొన్నారు.

## సికింద్లాపూర్ దేవస్థానానికి రూ.4 లక్షల 65 వేల ఆదాయం



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

**మెదక్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల పరిధిలోని సికింద్లాపూర్‌లో వెలసిన స్వయంభు శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి 4 లక్షల 65 వేల 233 రూపాయల ఆదాయం సమకూరింది. గురువారం దేవస్థానంలో హుండీ లెక్కింపుతోపాటు కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, కార్యనిర్వహణాధికారి ఉప్పల శశిధర్, ప్రధాన అర్చకులు ధనుంజయశర్మ, సర్పంచి ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నర్సింహారెడ్డి, ఉప సర్పంచి సూరారం నర్సింలు తదితరుల సమక్షంలో జరిగింది. హుండీ లెక్కింపులోభాగంగా 1 లక్షా 34 వేల 233 రూపాయలు రాగా, పులిహోరా, లడ్డు వేలంపాటలో దౌల్తాబాద్ గ్రామానికి చెందిన వెంకటేష్‌గౌడ్ 3 లక్షల 31 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. త్వరలో జరుగనున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలతో పాటు జాతర ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్య నిర్వహణాధికారి ఉప్పల శశిధర్, ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మలు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, చేగూరి కుమార్‌గౌడ్, చంద్రాగౌడ్, వెంకటేష్‌గౌడ్, సార శేఖర్‌గౌడ్ ఉన్నారు.

## ఆలయాలకు ధనుర్మాస శోభ

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** ధనుర్మాసాన్ని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని శ్రీకోదండ రామాలయం, శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏడవ రోజు గురువారం ధనుర్మాసోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల ప్రధాన అర్చకులు భాష్యం మధుసూదనాచార్యులు, నరేంద్ర దేవాలయాల్లో నెలకొని ఉన్న ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా పూలతో అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఏడవ రోజు అష్టోత్తర శతనామార్చన, తిరుప్పావై సేవా కాలం ఆలయంలో భక్తులు పఠించారు. ధనుర్మాసం సందర్భంగా భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకొని అర్చన, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తి గీతాలు, భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ క్యాక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్, సభ్యులు నందిని శ్రీనివాస్, చకిలం శ్రీను, బద్రినాథ్, మల్లేశం, యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్, పురుషోత్తం, దేవేందర్‌రెడ్డి, గోపాలకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీసులు చేరువ కావాలి : అల్లాదుర్గం సిఐ జార్జ్



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న పోలీసులు

**పెద్దశంకరంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** పోలీసులు ప్రజలను చైతన్యపరచడంతో పాటు సేవలను మరింత చేరువ చేసేందుకే కమ్యూనిటీ కనెక్టింగ్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చేపట్టడం జరిగిందని అల్లాదుర్గం సీఐ జార్జ్ తెలిపారు. గురువారం ఉదయం 5 గంటలకు కోలపల్లి గ్రామాన్ని పోలీసులు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ఉపయోగం, సైబర్ నేరాలు, షీటీమ్స్ వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు. జాతీయ రహదారిపై వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధృవపత్రాలు లేని 5 ఆటోలు, 25 బైక్‌లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనానికి సంబంధించిన అన్ని ధృవపత్రాలను చూపించి వాహనాలను తీసుకెళ్లాలని పోలీసులు తెలిపారు. అల్లాదుర్గం సర్కిల్ పరిధిలో ప్రతి వారం ఒక గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు సీఐ జార్జ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లక్ష్మీ నర్సింలు, ఉప సర్పంచి మాణిక్య, శంకరంపేట, రేగోడ్, టేక్మాల్, అల్లాదుర్గం ఎస్ఐలు బాలరాజు, సత్యనారాయణ, లింగం, ప్రవీణ్‌రెడ్డితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి షాక్....

### నార్సింగి మండల ఎంపిపి చిందం సబిత రాజీనామా.

**ప్రొటోకాల్ ప్రకారం విలువ ఇవ్వడంలేదని ఆవేదన**

**రామాయంపేట మున్సిపాలిటీ (నార్సింగి), డిసెంబర్ 22, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీకి మెదక్ జిల్లా నార్సింగి మండలంలో పెద్ద షాక్ తగిలింది. ఏకంగా మండల ఎంపీపీ పార్టీకి రాజీనామా చేశారు. వివరాల్లోకి వెళ్తే నర్సంపల్లి గ్రామ ఎంపిటీసిగా బీఆర్ఎస్ పార్టీనుండి గెలుపొంది మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ)గా ఎన్నికైన చిందం సబిత రవీందర్ గురువారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బి ఫామ్ పొంది ఎంపిటీసీగా గెలిచి, ఎంపిపి పదవి చేపట్టానని, కానీ నేతలందరూ ప్రొటోకాల్ పాటించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక బీసీ మహిళ అయినప్పటికీ తనకు చెప్పకుండా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి విషయమై అధిష్టానంకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని అయినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. తమ మండల పరిధిలోని కొన్ని గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు మంజూరు విషయమై తనకు తెలియకుండా తమ పార్టీ నాయకులే వ్యవహరిస్తున్నారని అన్నారు. అందుకే పార్టీలో భవిష్యత్తులో కూడా ఎవరికి కూడా ఇలాంటి ఘటనలు జరగకుండా పార్టీ చర్యలు తీసుకోవాలని సూచిస్తూ తాను పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు విలేఖరుల సమావేశంలో వెల్లడించారు.



మాట్లాడుతున్న నార్సింగి ఎంపిపి చిందం సబిత

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**కొల్చారం, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** కొల్చారం మండల సర్వ సభ్య సమావేశం గురువారం ఎంపీపీ మంజులకాశీనాథ్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం కొల్చారంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సహకార సంఘం చైర్మన్లు, ఆయా శాఖల మండల అధికారులు హాజరై ప్రస్తుతం జరుగుతున్నటువంటి అభివృద్ధి పనుల సమాచారాన్ని సభాముఖంగా వివరించారు. అనంతరం ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ మాట్లాడుతూ మరమ్మతులు త్వరగా పూర్తిచేసి మిషన్ భగీరథ ద్వారా గ్రామాలకు నీరు సరఫరా అయ్యే విధంగా చూడాలన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి కృషితో నూతన ఎంపీడీవో భవన నిర్మాణ పనులు శరవేగంగా జరిగి ప్రారంభ దశకు చేరుకున్నాయన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, సూపరింటెండెంట్ విఠల్ నాయక్, ట్రాన్స్‌కో ఏఈ అహ్మద్ అలీ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంపీపీ మంజుల



గణిత దినోత్సవ వేడుకల దృశ్యం

## గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని పోటీలు

**హుస్నాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం రోజున శ్రీనివాస రామనుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని గణితదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, రంగవల్లి పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ అల్లి శైలేందర్‌లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్, శ్రీనివాస్, కమలాకర్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

**శ్రీసిద్దార్థ పాఠశాలలో...**

గురువారం పట్టణంలోని శ్రీసిద్దార్థ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు 50 రకాల గణిత నమూనాలను తయారు చేసి ప్రదర్శన ద్వార పాఠశాల ప్రాంగణాన్ని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, కరస్పాండెట్ రాథాసురేందర్‌రెడ్డితో పాటు విద్యార్థుల తల్లిత ండ్రులు పాల్గొన్నారు.

**సర్ సివి రామన్ పాఠశాలలో...**

పట్టణంలోని సర్ సివిరామన్ పాఠశాలలో గురువారం శ్రీనివాస రామనుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కాయిత నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గణిత నమూనాలను తయారు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాకపబృధం పాల్గొన్నారు.

**మోడల్ స్కూల్‌లో...**

పట్టణంలోని మోడల్ స్కూల్(ఆదర్శ పాఠశాలలో) రశీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ అన్నపూర్ణ మాట్లాడుతూ రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.

**విష్ణు హైస్కూల్‌లో...**

**నర్సాపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాల ఆవరణలో గల విష్ణు హై స్కూల్ లో గురువారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విష్ణు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జామీ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరు కలిసి జ్యోతి ప్రజ్వలనచేసిన అనంతరం గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వైపర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్రం పై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ మేరకు విద్యార్థులకు గణిత శాస్త్రం పై క్లుప్తంగా వివరించారు. గణిత ఉపాధ్యాయులు గణిత శాస్త్రం పై పలు సలహాలు, సూచనలు విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో వైపర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్, విష్ణు స్కూల్ ప్రధానోపాధ్యాయులు జామీ, ఉప ప్రదానోపా ధ్యాయయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదిరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలన్నీ పంచ సూత్రాలను పాటించాలి

**డిఆర్డీఏ అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి భీమయ్య**

**నిజాంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** నిజాంపేట మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం మండల మహిళ సమాఖ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా డిఆర్డిఏ అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి భీమయ్య హాజరయ్యారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘం పంచసూత్రాలు అయిన సమావేశములు ప్రతి నెల జరుపుకోవడం, పొదుపులు చేస్తూ, అంతర్గత అప్పులు తీసుకొని తిరిగి చెల్లింపులు చేయాలని, రికార్డులు సక్రమంగా నిర్వహిచుకోవాలని, గ్రామసంఘాల నాయకులు అన్నిసంఘాలు ఈ పంచసూత్రాలు పాటించే విధముగా చూడాలన్నారు. సంఘాల యొక్క నిధుల వివరములు తెలిసి ఉండాలని, సమావేశాలలో మాత్రమే ఆర్థిక లావాదేవీలు జరగాలని సూచించారు. సభ్యులు తీసుకున్న రుణాలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాల్లో పెట్టుబడి పెట్టుకొని, ఆస్తులు సృష్టించుకోని, తిరిగి చెల్లింపులు సకాలంలో చేసే విధముగా గ్రామ సంఘాలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిపిఎం కెన్నడి వెంకటేశ్వర్లు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి స్వప్న, కోశాధికారి రేవతి, మండల ఎపిఎం వెంకటస్వామి, సీసీలు స్వరూప, లక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ కమ్ అకౌంటెంట్ స్వామి, గ్రామసంఘాల అధ్యక్షురాళ్లు పాల్గొన్నారు.

## పర్యావరణంపై కళా ప్రదర్శన

**రామాయంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ కోసం సాంస్కృతిక కళాసారధి కళాకారులతో అవగాహన కళాప్రదర్శన నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో సాంస్కృతిక సారధి కళాకారులు పాటలు పాడుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో తడిచెత్త, పొడిచెత్త, హరితహారం, ప్లాస్టిక్ నిషేదం పై కళాబృందంచే అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వ్యాధుల బారిన పడకుండా గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించుకోవాలని కళా ప్రదర్శనలో వివరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచేందుకు కృషి

**జిల్లా వెటర్నరీ, చైల్డ్ హెల్పర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమిత్ర**

**రామాయంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచేందుకు కృషి చేస్తున్నామని జిల్లా వెటర్నరీ, చైల్డ్ హెల్పర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుమిత్ర అన్నారు. పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను ఆమె తనిఖీ చేశారు. గత కొంతకాలంగా ఆసుపత్రులలో నిర్వహించిన ప్రసవాల సంఖ్యను ఆడిట్ చేశారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య తగ్గించి, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేలా తనిఖీలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. అవసరం అయితే తప్ప ప్రసవాలకు సర్జరీలు చేయడం చట్టరీత్యా నేరమని ఆమె తెలిపారు.



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న పట్లోరి రాజు

## బిఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి : పట్లోరి రాజు

**మెదక్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** భారాస పాలనలోనే తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని ఖాజాపూర్ తండా, చెన్నాయిపల్లి, సంగాయపల్లి, గవ్వలపల్లి, మాందాపూర్ తండా, రుద్రారం, సూరారం, భాగీర్తిపల్లి గ్రామాలలో నూతన పంచాయతీ భవనాల నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.20లక్షల నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రులు, హరిష్‌రావు, దయాకర్ రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాదగిరి ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాములపల్లి నూతన పంచాయతీ భవనానికి రూ. 20 లక్షల మంజూరు

**హుస్నాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలం రాములపల్లి గ్రామానికి నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికిగాను తెలంగాణ ప్రభుత్వం రూ. 20 లక్షలు మంజూరు చేయించినందుకు గాను సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, సర్పంచ్ గంగం మదన్‌మోహన్‌రెడ్డి హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్‌కు ప్రత్యేక శుభాకాంక్షలతో పాటు ధన్యవాదాలు తెలియచేసారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ గ్రామానికి చెందిన చేబర్తి రామయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని సర్పంచ్ కప్పర భానుప్రకాశ్‌రావు పరా మర్శించి కుటుంబ సభ్యులకు రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నాయ కులు పాపమొల్ల రామచంద్రం, కొమురోల్ల శ్రీకాంత్, నర్సాపురం సురేష్‌లు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత

**మెదక్, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన నాగరాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాధిక డయాగ్నోస్టిక్ సెంటర్ వైద్యులు శ్రీధర్ రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో పోగుల రాజు, నరేష్‌గౌడ్, ఆకులరాజు, శ్రీమాన్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతుల దినోత్సవం

**సంగారెడ్డి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** హత్నూర మండలం పన్యాల గ్రామంలో జాతీయ రైతుల దినోత్సవాన్ని గురువారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల వికాస సేవ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ వంగల శ్రీరామ్, సంగారెడ్డి జిల్లా ప్రోగాం కో-ఆర్డినేటర్ ఎం రవికుమార్ హాజరై రైతుల యొక్క గొప్పతనం గురించి, రైతు దేశానికి వెన్నముక అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల వికాస ప్రతినిధులు ఎం రవికుమార్, వై దినేష్, ఎస్ అనిల్, జెడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీపీ నర్సింలు, పిఎసిఎస్ చెర్మన్ దుర్గారెడ్డి, ఎడిఎకె అరుణ, ఎపి, ఎపివో, ఎంఎడి, గ్రామ సర్పంచ్ శ్వేతబుచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ యాదగిరి, రైతుబంధు, మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి, స్కూల్ హెచ్ఎం కృష్ణ కుమారి, రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**సెయింట్ ఆంథోనిస్ పాఠశాలలో...**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** సెయింట్ ఆథోనిస్ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు సహజ మేధావి శ్రీ శ్రీనివాస్ అయ్యంగార్ 135వ జన్మదినమైన డిసెంబర్ 22వ తేదీని పురస్కరించుకుని స్థానిక సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ ఆంథోనిస్ పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రారంభంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈ కరుణాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఈ అరుణారెడ్డి, అడ్మినిస్టేషన్ హెడ్ ఈ జయబాలరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ విజయకుమార్‌రెడ్డి, పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి పాఠశాల యాజమాన్యం వారు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పథకాలను అందించారు.

## యుపిఎస్ పాఠశాలను పరిశీలించిన సర్పంచ్

**తలకొండపల్లి డిసెంబర్22, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలోని యుపిఎస్ స్కూల్ ఉన్న స్టూడెంట్‌కు ప్రాక్టికల్స్ చేయిస్తూ విద్య బోధించడం జరుగుతుందని ఉపాధ్యాయురాలు రాజేశ్వరి భూపతి నాయక్, రమ్య చెప్పారు. గురువారం యుపిఎస్ స్కూల్‌ను సర్పంచ్ చంద్రయ్య పరిశీలించి పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏ విధంగా పెడుతున్నారని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ప్రైవేట్ పాఠవాల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో చాలా చక్కగా చదువు చెప్పడం జరుగుతుం దని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ వైస్ చైర్మన్ మల్లయ్య, విలేజ్ సెక్రటరీ బాలరాజ్, సార్ శ్రీశైలం, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఢీకొట్టిన కారు....ఐదుగురికి గాయాలు

**రామాయంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు చెట్టును కారు ఢీకొన్న ఘటనలో ఐదుగురికి గాయాలయ్యాయి. గురువారం రాత్రి 8 గంటల సమయంలో మండల పరిధిలోని తొనిగండ్ల గ్రామ శివారులో మెదక్ వైపు నుండి రామాయంపేట వైపు వస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. ప్రమాదంలో కామారెడ్డి బిక్నూర్ రైల్వేస్టేషన్‌కుచెందిన ఐదుగురికి గాయాలయ్యాయి. ఐదుగురిని 108లో కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# హుస్నాబాద్‌లో ఘనంగా 'కాక' వర్ధంతి

**హుస్నాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త**

బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక, కార్మిక పక్షపాతిగా నిఖార్సయిన రాజకీయ జీవితం 'కాక' గడ్డం వెంకటస్వామిదని టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి వ్యాఖ్యానించారు. గురువారం హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరాస్తాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాక వర ్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన కాక తండ్రి ఒక సుతారిగా పనిచేసిన కాలంలో ఆర్యసమాజంలో ఆయన విద్యాభ్యాసం కొనసాగించారని అన్నారు. అనాడు గాంధీ పాఠశాలకు వచ్చి మీరు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనాలని వ్యాఖ్యానించారు. ఆయన మాటలను తీసుకుని కాక ఉత్తేజితుడైన స్వతంత్ర్య ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్యం సిద్దించిన 1952కాలంలో అసెంబ్లీ టికెట్‌ను కాక కు కేటాయించగా ఓటరు లిస్టులో తప్పుడుగా రావడం తో పోటీ చేయలేకపోయారని 1957లో పోటీ చేసి అసెంబ్లీలో కాలు మోపాడని కేడం లింగమూర్తి ఆయన గురించి వివరించారు. వర్ధంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, జిల్లా అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది చిత్తారి రవీందర్, కౌన్సిలర్ ఫోరం అధ్యక్షురాలు చిత్తారి పద్మ, మహిళా అధ్యక్షురాలు బోనగిరి రజిత, ఎల్కతుర్తి అధ్యక్షురాలు పిన్నింటి సుష్మారెడ్డి, నాయకులు మైదంశెట్టి వీరన్న, మాజీ ఎంపిటిసి సభ్యులు మహ్మద్ హసన్,



హుస్నాబాద్‌లో 'కాక'కు నివాళులర్పిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న కొండన్ సురేందర్‌గౌడ్

## అన్ని రంగాల్లో మున్సిపల్ పాలకవర్గం వైఫల్యం

**-కాంగ్రెస్ నేత కొండన్ సురేందర్‌గౌడ్**

**మెదక్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** అన్నిరంగాల్లో మున్సిపల్ పాలకవర్గం వైఫల్యంచెందిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండన్ సురేందర్ గౌడ్ అన్నారు. గురువారం టీఎన్జీవో భవన్‌లో మెదక్ అభివృద్ధి జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మెదక్ మున్సిపల్ చైర్మన్ అన్ని రంగాల్లో వైఫల్యం చెందారని, మెదక్ పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ అధ్వానంగా తయారయ్యాయని, ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దామని మూడునెలల ముచ్చటగానే మిగిలి పోయిందన్నారు. మహనీయుల విగ్రహాలను రోడ్డు విస్తరణ సమయంలో తీసివేసిన పాలకవర్గం, విస్తరణ పూర్తయ్యాక అక్కడే ప్రతిష్టిస్తామని మాట ఇచ్చారని, దీనిని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన కరువైందన్నారు. సీఎం కేసీఆర్ మెదక్ పట్టణానికి రింగ్ రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారని, అది కలగానే మిగిలిందన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే కూడా వైఫల్యం చెందారని అన్నారు. దాయర రోడ్డుకు నిధుల కేటాయించామని మాటలకే పరిమితమయ్యారని, ఈ విషయంలో పాలకవర్గం స్పందించకపోతే త్వరలోనే జేఏసీ ఆధ్వర్యంలో మెదక్ మున్సిపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎండి. అఫ్జల్, నర్సింలు, కరీం తదితరులు పాల్గొన్నారు.

## 24న శివ్వంపేట మండల సర్వ సభ్య సమావేశం

**మెదక్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 24వ తేదీన జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి కాసం నవీన్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. అదేవిధంగా అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరవుతారని చెప్పారు. మండలంలో వివిధ శాఖల పరిధిలో జరుగుతున్న అంశాలపై, తదుపరి విధివిధానాలపై సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందన్నారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## నేటి ధర్నాకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలి

**-పార్టీ మండల అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్త**

**కొల్చారం, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు (శుక్రవారం) జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమానికి మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరు కావాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్త పిలుపునిచ్చారు. ఎంపీపీ, జెడ్పీటీసీలు, సొసైటీ చైర్మన్లు, రైతు సమన్వయి సమితి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై ధర్నాను విజయవంతం చేయాలన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మంజీరా విద్యాలయంలో శ్రీరామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బాగంగా నిజజీవితంలో గణితం ఉపయోగాన్ని తెలిపే నాటికలను ప్రదర్శించారు. అలాగే మాథ్స్ క్విజ్, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. గణితానికి సంబంధించి పలు ఆకృతిలో కూర్చొని విద్యార్థులు చూపరులను ఆకట్టుకున్నారు. అతనంతరం పాఠశాలలో గణిత ఎగ్జిబిషన్‌లను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయుడు పుట్టి సురేష్, ఉపాధ్యాయులు మౌనిక, జయప్రకాశ్, రమేశ్, శ్రీలత, రాంరెడ్డి, అమూల్య, అనిల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

**వివేకానంద విద్యాలయంలో...**



విద్యార్థుల గణిత ప్రదర్శన దృశ్యం

**రామాయంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని స్థానిక వివేకానంద విద్యాలయంలో వివిధ రకాల గణిత సంబంధిత ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగింది. గణితం యొక్క ప్రాముఖ్యత, ఉపన్యాసాలతో విద్యార్థులు చురుకుగా పాల్గొని, వారి నైపుణ్యాలను ప్రదర్శించారు. కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ఎ.రామ్‌కుమార్, మరియు మేనేజ్‌మెంట్ మెంబర్ ఎం.రవీందర్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు కె.రవికాంత్, దివ్యతేజ, రామ్ ప్రసాద్, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**లక్ష్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...**

రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామనుజన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్, పాటల పోటీలు వ్యాసరచన పోటీలు, నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ మూర్తి, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**కోనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో....**

ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని రామాయంపేట మండల పరిధిలోని కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు విద్యార్థులకు ముగ్గుల పోటీలు, చిత్రలేఖనం పోటీలతోపాటు థర్మకోల్ షీట్స్ తో ఎలక్ట్రానిక్ వస్తువులు, రోబోలను తయారు చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ రషీద్ తెలియజేశారు. కొంతమంది విద్యార్థులకు పాటలు, మరియు వ్యాసరచన, క్విజ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో గణిత ఉపాధ్యాయుడు శివరాజయ్య విద్యార్థులకు మ్యాథ్స్‌లో చక్కటి మెలకువలను గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఐరేని రవీందర్‌గౌడ్, భగవాన్ దాస్, ఎం.భాగ్యలక్ష్మీ, జి. భాగ్యలక్ష్మీ, శ్రీనివాస్, దేవేందర్‌తో పాటు ఉపాధ్యాయం బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తొనిగండ్ల స్కూలును సందర్శించిన డీఈవో

**రామాయంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** రామాయంపేట మండల తొనిగండ్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్ సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా విద్యార్థుల సామర్థ్యాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యం పెంచడం కోసం ప్రత్యేకంగా ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**రామాయంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గురువారం రామాయంపేటలోని పలుకాలేజీల విద్యార్థులు ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెదక్ క్రాస్‌రోడ్డువద్ద కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు. ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

Main-III(MDK):Main-III(MDK).qxd 12/22/2022 9:36 PM Page 1





క్రిస్మస్‌పండుగ బహుమతులను అందిస్తున్న ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్

## క్రైస్తవుల సంక్షేమానికి సిఎం కృషి : ఎమ్మెల్సీ

**సిద్ధిపేట రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం కెసిఆర్ నాయకత్వంలో క్రిస్మస్ పండగను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుసేన్ అన్నారు. సిద్ధిపేటకు చెందిన గాడ్ విజన్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం సిద్ధిపేటలో సంస్థ గౌరవాధ్యక్షులు నెలమల్లి సికెందర్ అధ్యక్షతన క్రిస్మస్ సంబరాలు నిర్వహించి పాస్టర్లకు పండుగ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృతనిశ్చయంతో పని చేస్తున్నారని తెలిపారు. సిద్ధిపేట నియోజకవర్గంలో మంత్రి హరీష్‌రావు నాయకత్వంలో అన్ని కులాలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు. క్రైస్తవులు అంటేనే ప్రేమ, సహాయం, దయ వంటి గుణాలు కలిగి ఉంటారని తెలిపారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ కడవెర్గు రాజనర్సు, సంస్థ గౌరవాధ్యక్షులు నెలమల్లి సికెందర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పాస్టర్లు జాషువా, పాల్, సాగర్, రాజారత్నం, జాషువా, కరుణాకర్, బెన్ని తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం లేక ఇబ్బందిపడుతున్న విద్యార్థులు

**-ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్**



డిపో మేనేజర్‌తో మాట్లాడుతున్న రాచకొండ ప్రశాంత్

**గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** బస్సు సౌకర్యం లేక 40 గ్రామాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్ పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో విద్యాభ్యాసం కోసం వివిధ గ్రామాల నుండి విద్యార్థులు రాకపోకలు సాగిస్తుండగా పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ శ్రీనివాసరావును గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు మూడు రోజులుగా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో చేపట్టిన పరిశీలనలో సుమారు 40 గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని తెలిసిందన్నారు. మరికొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం ఉన్నా సమయానికి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనివల్ల పేద విద్యార్థులకు ఆర్థిక భారం ఎక్కువ అవుతుండగా వారి తల్లిదండ్రులు పిల్లలను చదువు మానిపించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు అజయ్, తిరుపతి, శ్రావణ్, కపిల్, రాజు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ ఆలయం వద్ద బహిరంగ వేలం



వేలంపాట నిర్వహిస్తున్న కొండపోచమ్మ ఆలయ ఈఓ, చైర్మన్

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ నర్సాపూర్‌లో వెలసిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారికి సంబంధించిన వివిధ రకాల టెండర్లను ఆలయ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ మోహన్ రెడ్డి,సర్పంచ్ గర్నెపల్లి రజితరమేష్, ఎంపిటిసి కావ్యదర్గయ్య ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాటను గురువారం నిర్వహించారు. ఈ వేలంలో కొబ్బరి కాయల విక్రయం తీగుల్‌నర్సాపూర్ గ్రామానికి చెందిన చెట్టుపల్లి భాగ్యమ్మ రూ.11.20 లక్షలకు దక్కించుకోగా కొబ్బరి ముక్కలను సేకరించే హక్కును బోయిని ప్రశాంత్ రూ.6.10 లక్షలకు దక్కించుకున్నారు. అమ్మవారి ఒడి బియ్యం మేధిని అనిత రూ.8.65 లక్షలకు, ప్రసాదం లడ్డూ, పులిహోర హక్కును చెక్కల నరేష్ రూ.25.20 లక్షలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఈఓ మోహన్‌రెడ్డి, చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బహిరంగ వేలంపాట ద్వారా వివిధ టెండర్లను దక్కించుకున్న వారందరు ఆలయ జాతర ప్రారంభం నుంచి ఈ హక్కును కలిగి ఉంటారని, వేలంపాట ద్వారా వచ్చిన ఆదాయాన్ని అమ్మవారి బ్యాంకు ఖాతాలో జమచేసి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, మాజీ చైర్మన్ లక్ష్మినర్సింహ్మారెడ్డి, పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజలు, ఆలయ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## నేడు సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

**-ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి**

**గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు సిద్దిపేటలోని ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా,నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు వ్యవసాయ పొలాల వద్ద కల్లాలు పోసుకోగా ఎన్ఆర్ఈజిఎస్ నుండి రైతులకు ఇచ్చిన డబ్బులను తిరిగి వాపస్ ఇవ్వాలని ఇబ్బంది పెడుతున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు హాజరుకానున్న ఈ నిరసన కార్యక్రమానికి ఆత్మకమిటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

**ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

**దుబ్బాక / అక్బర్‌పేటభూంపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. గురువారం దుబ్బాక మండలంలోని హబ్సీపూర్ గ్రామ సర్పంచ్ ఆస్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించడంతోపాటు అక్బర్‌పేటభూంపల్లిమండలంలోని నగరం గ్రామంలో సర్పంచ్ ఆరుట్ల స్వరూపా, పోతరెడ్డిపేట సర్పంచ్ పుంట్లగారి శంకర్ ఆధ్వర్యంలో హైమాస్ట్‌లైట్లను ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం దుబ్బాక నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, దూలం వెంకట్ గౌడ్, చింత సంతోష్ కుమార్, మంచ శ్రీనివాస్, ఎల్లారెడ్డి, మట్ట మల్లా రెడ్డి, సుంకు ప్రవీణ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు



సిద్ధిపేటలో ప్రదర్శనలు నిర్వహిస్తున్న విద్యార్థులు



అంగడికిష్టాపూర్‌లో రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

**సిద్ధిపేట రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రసిద్దిగాంచిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని జిల్లా కేంద్రంలోని శ్రీవాణి టెక్నో స్కూల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్.సత్యం మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్ మోడల్స్ ద్వారా విద్యార్థులు పాఠాలను అసక్తికరంగా, సులభంగా నేర్చుకోవడానికి ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పైతగరస్, త్రినోమెట్రి, వర్గ మూలాలు, తదితర మాథ్స్ మోడల్స్ ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

మండలపరిధిలోని జంగపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వైదుగుల భాస్కర్ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికి అందించిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కంచం యాదగిరి, ఉపాధ్యాయులు సోమ గారి నాగిరెడ్డి, సౌజన్య,కొండం శ్రీకాంత్‌రెడ్డి, నిమ్మ సాయిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**భూంపల్లి హైస్కూల్‌లో...**

మండల పరిధిలోని భూంపల్లి హైస్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజయ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, పజిల్స్,గణిత శాస్త్రంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల చేత ప్రదర్శనలు తయారు చేయించి తోటి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, దయాసాగర్‌రెడ్డి, రవి, శేఖర్, శ్రీనివాస్‌గౌడ్, ప్రకాష్, వెంకటరెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

**అంగడికిష్టాపూర్‌లో...**

**మర్కుక్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం శ్రీనివాస రామానుజన్ పేరుపై తపాల బిల్లను విడుదల చేసి ఆయన జన్మదినం డిసెంబర్ 22వ తేదీని జాతీయ గణితదినోత్సవంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. శ్రీనివాసరామానుజన్‌లో ఆసాధారణంగా దాగియున్న అంతర్‌దృష్టి ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తగా నిలబెట్టిందని, ఏగణిత సూత్రాన్ని నిరూపణలులేకుండా ఆయన ఆవిష్కరించేవారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**హుస్నాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా గణితదినోత్సవ వేడుకలను పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో జతీయసేవాపథకం ఆధ్వర్యంలో చైర్మన్ నల్లా రామచంద్రారెడ్డి, కోఆర్డినేటర్ కరుణాకర్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ ఆవిష్కరించిన సూత్రాలను గుర్తచేసూ విద్యార్థినులు రామనుజన్‌ను ఆదర్శంగా తీసుకుని పటుట్టలతో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రీజనింగ్, మానసిక సామర్థ్యాలు వంటి విషయాలతోపాటు ఇతర తార్కిక పరిష్కారాలతో నైపుణ్యం సాధించాలని పోటీ పరీక్షల్లో విజయాన్ని సొంతం చేసుకోవాలని రామచంద్రారెడ్డి విద్యార్థినులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకబృందం డి రవిందర్, సదానందం, ఎస్‌కవిత, కె.స్వరూప, సంపత్, గన్నబోయిన కవిత, రాజేంద్ర ప్రసాద్, టి.పద్మ, టి.భాగ్యలక్ష్మి వలంటీర్లు, విద్యార్థినులు హాజరయ్యారు.

## వేద విద్యార్థులకు వార్షిక పరీక్షలు

**వర్గల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** వర్గల్ శ్రీ విద్యా సరస్వతీ ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీ శారదా వైదిక స్మార్త విద్యాలయ వార్షిక పరీక్షలు గురువారం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో హైద్రాబాద్ నుండి వచ్చిన వేద భవన్ పరీక్షల అధికారులు వార్షిక పరీక్షలు నిర్వహించగా 80 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి మాట్లాడుతూ అంతరించిపోతున్న వేద విద్యను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా వర్గల్ క్షేత్రం ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఏటా 80 మంది వేద విద్యార్థులను తీర్చిదిద్దుతూ వేద విద్యను ప్రపంచానికి పంచుతున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా వర్గల్ క్షేత్రంలో వేద విద్యను పొందిన విద్యార్థులు లోక కళ్యాణార్థం దృష్టి సారించాలని తద్వారానే వేదాల మనుగడ, ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన సాధ్యపడుతుందని వివరించారు.

## శరీర అవయవ దానంపై అవగాహన కలిగి ఉండాలి

**హుస్నాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** శరీర అవయవ దానంపె విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ నేత్ర అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ అన్నారు.గురువారం రోజున హుస్నాబాద్‌లోని ప్రభుత్వబాలుర పాఠశాలలో సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శరీర అవయవ దానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బూట్ల రాజమల్లయ్య,ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అశోక్,రాజేందర్ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**డిసిసి ఒబిసి సెల్ చైర్మన్ సూర్యచంద్రవర్మ**

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** పేదలను అదుకోవడానికి డిసిసి ఒబిసి సెల్ ఎల్లావేళాల అందుబాటులో ఉంటుందని డిసిసి ఒబిసి సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచం ద్రవర్మ అన్నారు. మండల పరిధిలోని రావు రూకుల గ్రామంలో పేదకుటుంబానికి చెందిన వె ంకటయ్య మరణించడంతో విషయం తెలుసుకున్న ఆయన గురువారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లల చదువులకు సహకరిస్తానన్నారు. కార్యక్రమంలో ఒబిసి సెల్ ప్రధాన కార్యదర్శి జంగోని శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షులు గరిపల్లి వెంకటి, నాయకులు నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు మురళి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్‌పిటిసిని పరామర్శించి జెడ్‌పి చైర్మన్

**వర్గల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** జెడ్‌పిటిసి బాలుయాదవ్ మాతృమూర్తి నర్సమ్మ ఇటీవల మృతిచెందగా గురువారం సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ పరామర్శించారు. నర్సమ్మ చిత్రపటానికి



నర్సమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్‌పి చైర్మన్ రోజాశర్మ

## ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.గురువారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం ఏర్పాటుచేయగా ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సురభి మెడికల్ కళాశాల వారు తమ ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి మందులు సైతం ఉచితంగా ఇవ్వడమే కాకుండా సిద్ధిపేటలోని వారి మల్టిస్పెషాలిటీ ఆసుపత్రిలో అన్ని వ్యాదులకు ఉచితంగా ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్నారని,ప్రజలు అనారోగ్యానికి గురైతే వారి సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బజు రమాదేవి రవిందర్, చిత్తారి పద్మ,దొడ్డి శ్రీనివాస్, వాల సుప్రజనవీన్‌రావు,కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి,మెడికల్ సూపరిండెంట్ శివరామచారి,జనరల్ మెడిసిన్ ప్రొఫేసర్ హెచ్‌వొడి కరుణాకర్,హాస్పిటల్ పిఆర్‌వొ పర్శరాములు, డా హర్ష, గోపికృష్ణ, నాగసింధు, హాస్పటల్ మేనేజ్‌మెంట్ వెంకటేశ్వరరావు, సిబ్బంది చరణ్,ఆరె శ్రవణ్ పాల్గొన్నారు.

## నాచగిరి దేవాలయ హుండీ లెక్కింపు



నాచగిరి ఆలయంలో హుండీ లెక్కిస్తున్న దృశ్యం

**వర్గల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** మండలపరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీనాచగిరి లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కట్ట సుధాకర్‌రెడ్డి, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా పర్యవేక్షణాధికారి శివరాజుల సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది. 98 రోజులకు గానూ 17 లక్షల 59,051 రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాచారం ఎంపిటిసి వెంకటేష్‌గౌడ్, మాజీ ధర్మకర్త నంగునూరి సత్యనారాయణ, అన్నపూర్ణ సేవా సమితి, పద్మజా సేవా సమితి, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సెయింట్ జోషఫ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**హుస్నాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం రోజున పాఠశాల ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్‌మస్,నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏసుక్రిస్తు జనన విధానం ఉట్టిపడేలా విద్యార్థులు రూపొందించిన పశువుల పాక క్రిస్‌మస్ ట్రీ వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్‌మస్ తాత వేషదారణ, నాటకాలు, పాఠలు, నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా ఇన్నారెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఏటా పాఠశాలలో ఈ వేడుకలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు వారి తల్లితండ్రులకు ముందస్తు క్రిస్‌మస్,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.






క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పద్మశాలి సంఘం 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను గురువారం సంఘం అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి కాముని మురళి, ఉపాధ్యక్షుడు తుమ్మ శ్రీనివాస్, కోశాధికారి సూరం లింగం, సహాయ కార్యదర్శి గుండు లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో స్థానిక చేనేత సహకార సంఘం భవనంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు సర్గం రాజేశం, కార్యవర్గ సభ్యులు దేవులపల్లి రాజారామ్, ఆడెపు బాల్‌చంద్రం, సబ్బని తిరుపతి, గుజ్జ వెంకటేశం, గుల్లపల్లి కుమార్, పాశికంటి శ్రీనివాస్, గుల్లపల్లి విష్ణు, గాడిపల్లి విజయ్‌కుమార్, చెప్యాల మల్లేశం, దేవసాని పోశెట్టి, నల్ల శివకుమార్, యూత్ కమిటీ సభ్యులు తలకొక్కుల ప్రేమ్‌కుమార్, దేవసాని హనుమాన్‌దాస్, సబ్బని చంద్రమౌళి, దార సంతోష్, గుండు మల్లేశం, గుండు చంద్రశేఖర్, పెండెం కృష్ణ, మెరుగు శ్రీనివాస్, వడ్డేపల్లి రమేష్, మసన భాస్కర్, పేర్ల నర్సింలు, వడ్డేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న సర్పంచ్ భానుప్రకాశ్‌రావు

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ గ్రామంలోగల అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం చిన్నారులకు సర్పంచ్ కప్పర భానుప్రకాశ్‌రావు అన్నప్రాసన చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు అన్నప్రాసనతో పాటు అక్షరాభ్యాసం చేయించడం జరిగిందని, అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందించే బాలామృతంను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కళమ్మ, వార్డు సభ్యులు కనకయ్య, ఆయా, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**హుస్నాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఉద్యమం తప్పదని ఏఐఎస్ఎఫ్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు చిట్యాల శేఖర్ డిమాండ్ చేశారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి,ఇచ్చిన హామీని నెరవేర్చలేదని వెంటనే నెరవేర్చి విద్యార్థుల ఆకలి తీర్చాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3500 కోట్ల రూపాయల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని,తద్వారా విద్యార్థులు సర్టిఫికేట్ల కోసం వెళ్తే విద్యాసంస్థల యాజమాన్యం వేదింపులకు గురిచేస్తూందని పెండిగ్‌లో ఉన్న ఫీజు రీయం బర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలో పెరిగిన ధరలకు అను గుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవింద్,శ్రీను పాల్గొన్నారు.

## నేడు జిల్లా కేంద్రంలో మహా ధర్నా

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంట అరబోత కల్లాలపై కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతులకు అనేక విధాలుగా ఉపయోగపడే కల్లాల నిర్మాణాన్ని కావాలనే కేంద్ర ప్రభుత్వం రాద్ధాంతం చేస్తుందన్నారు. మంచి కార్యక్రమం కోసం రైతులకు ప్రభుత్వం చేసిన సహాయాన్ని ఉపాధి హామీ నిధుల మళ్లింపు అంటూ దుష్ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రైతు ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుంద న్నారు. రాష్ట్రంపై అసత్యపు ప్రచారం చేస్తున్న నేపథ్యంలో ఈనెల 23న జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట రైతు మహా ధర్నా నిర్వ హించడం జరుగుతుందన్నారు. రైతులను అదుకోవడానికి వ్యవసాయం తో ఉపాధి హామీని అనుసంధానం చేయాలన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుంటున్నా కేంద్ర మాత్రం ఉపాధి హామీకి నిధులు తగ్గిస్తుందన్నారు. రైతు మహాధర్నాకు మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో స్థానికసంస్థల ప్రజాప్రతినిధులు, రైతుబంధు నాయ కులు, పార్టీశ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**గజ్వేల్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 120 మంది పేద వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ టి.లక్ష్మణ్ మాట్లాడుతూ తలకొక్కుల చంద్రకళ ఏడవ వర్ధంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రాబోయేరోజుల్లో ట్రస్టుఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు ట్రెజరర్ టి.దుర్గాప్రసాద్, సెక్రటరీ టి.మధుసూదన్,సభ్యులు టి.భాగ్యలక్ష్మి, టి.స్వరూప, టి.శ్రీలత, ఎ.వెంకటలక్ష్మి, కె.సరోజినీదేవి, ఆడెపు కృష్ణమూర్తి, తుమ్మ శ్రీనివాస్, నల్ల శివకుమార్, రాంసాగర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి బిఆర్ఎస్ సర్కారు కృషి

**ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్**

**కోహెడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి బిఆర్ఎస్ సర్కారు కృతనిశ్చయంతో పనిచేస్తుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్ అన్నారు. మండలపరిధిలోని శనిగరం మినీ రిజర్వాయర్‌లో గురువారం ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్, మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి రూ.12 లక్షల విలువ చేసే 4 లక్షల 94 వేల రొయ్య పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రభుత్వం సబ్సిడీపై వాహనాలు,వలలు ఇతర వస్తువులు అందిస్తుందన్నారు. శనిగరం మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 275 మంది నాలుగు గ్రామాల మత్స్యకారులు ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందుతున్నారని తెలిపారు. శనిగరం రిజర్వా యర్‌లో ఈ ఏడు 9 లక్షల 87 వేల 966 చేప పిల్లలు, 4 లక్షల 94 వేల రొయ్య పిల్లలను వదల డం జరిగిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో 41 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉన్నాయన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 158 చెరువులు, కుంటల్లో ఈ ఏడు 48,04,559 రూపాయల విలువ చేసే చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్, జడ్పీటిసి నాగరాజు శ్యామల మధుసూదన్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు, నాయకులు కర్ర శ్రీహరి, అవుల మహేందర్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



శనిగరం మినీ రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే తదితరులు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే**

**కోహెడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ సర్కారు ముందుకు సాగుతుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం మండలానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు రూ.2,69,500 సిఎం ఆర్ఎఫ్ చెక్కు లను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ అసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కొక్కుల కీర్తి సురేష్, జడ్పీటిసి నాగరాజు శ్యామల మధుసూదన్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు, పార్టీ నాయకులు కర్ర శ్రీహరి, పార్టీ మండల అధ్యక్షులు అవుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public hereby informed that **Smt. NARSAMPALLY VASANTHA W/o Sri. NARSAMPALLY BABU,** aged about 41 years, Occ: House Wife, R/o. Baswapur Izara Village, Mulugu Mandal, Medak District, Telangana State, has approached the Malkajgiri Branch, Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. NARSAMPALLY VASANTHA** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the agriculture land bearing survey No.19 & 17, admeasuring Ac.2-00 gts., out of Ac.4-20 gts, Situated at Baswapur Izara Village, and Grampanchayath, Mulugu Mandal, Medak District, Regn. Sub-Dist: Gajwel, Regn. Dist: Medak at Sangareddy, M.P.P. Mulugu, Z.P.P. Medak-Sangareddy, Telangana State and Bounded by: North: Donor's Land (Land of Narsampally Babu), South: South: Land of S.K. Babumiya, East: Donor's Land (Land of Narsampally Babu), West: Land of N. Sathyanarayana.

**Sd/- P. SRINIVASA RAO**
**Advocate**
Flat No.A-14, Ground Floor, Srinivasa Heights Apts, Adarshnagar, Uppal, Hyderabad-39. Cell: **9346666438**



చర్చికి సౌండ్ మిక్సర్‌ను అందచేస్తున్న జడ్పీటిసి స్వప్న

## మెటల్‌కుంట చర్చికి సౌండ్ మిక్సర్ బహుకరణ

**న్యాల్‌కల్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని మెటల్‌కుంట గ్రామంలోని చర్చికి జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్ 50వేల రూపాయల విలువ గల సౌండ్ మిక్సర్‌ను అందచేశారు. గతంలో గ్రామస్థులు, గ్రామ సర్పంచ్ పీటర్‌రాజు వినతి మేరకు హామి చేసిన జడ్పీటిసి సభ్యులు క్రిస్మిస్ పర్వదినాలను పురస్కరించుకుని గురువారం గ్రామంలోని చర్చి వద్ద సౌండ్ మిక్సర్‌ను అందచేశారు. ఈ సందర్భంగా చర్చిలో పాస్టర్ ప్రత్యేక ప్రార్థనలు చేసిన అతిథులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామా నికి చేరుకున్న అతిథులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి పీటర్‌రాజు, మెటల్‌కుంట ఉప సర్పంచ్ వెంకటేష్, అత్నూర్ మాజీ సర్పంచ్ సంగ్రామ్ పాటిల్, బిఆర్ఎస్ నాయకులు పాండురంగారావు పాటిల్, బస్వరాజ్ పాటిల్, బోడ భాస్కర్, రాజేందర్‌రెడ్డి, రహీం, తిరుమల బక్కారెడ్డి, స్వామిదాస్, చంద్రశేఖర్‌రెడ్డి, పాస్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



శ్రీనివాస రామానుజం జన్మదిన వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

**మనూర్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** గణిత మేధావి శ్రీనివాస రామానుజం జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం మండలంలోని షెల్గిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు గణిత ముగ్గుల పోటీలు, గణిత ప్రతిభ, వ్యాస రచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. అంతకు ముందు పాఠశాలలో శ్రీనివాస రామానుజం చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. పాఠశాలలో గణితం బోధిస్తున్న ఉపాధ్యాయులు సిహెచ్ నర్సప్పను పాఠశాల బాధ్యులు శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత, ఉపాధ్యాయులు యస్ మంజుల దేవి, బి జోయతి, బి అంజయ్య, టి సాయిబాబా, వి నీరజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల విఆర్ఏల నూతన అధ్యక్షుడిగా చంద్రయ్య

**జోగిపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** అందోలు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నూతన అధ్యక్షుడిగా చంద్రయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారంనాడు బిఆర్ఎస్‌కేవీ జిల్లా ఉపాధ్యక్షులు మొగులయ్య ఆధ్వర్యంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. మండల కమిటి ఉపాధ్యక్షులుగా ఈశ్వరయ్య, వీరేశం, ప్రధాన కార్యదర్శిగా నిరుడి రమేష్, సహాయ కార్యదర్శిగా డప్పు యాదయ్య, కార్యదర్శిగా సంగమేశ్‌లు ఎన్నికైనారు.

## మిర్జాపూర్‌లో ఘనంగా అయ్యప్ప పడిపూజ

**న్యాల్‌కల్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్(ఎన్) గ్రామంలో అయ్యప్పస్వామి మహాపడిపూజా కార్యక్రమం వైభవంగా అయ్యప్ప స్వామి దీక్షాపరులు జరుపుకున్నారు. గ్రామనికి చెందిన అయ్యప్ప గురుస్వామి బర్ల శ్రీనివాస్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలోనిక సన్నిదానంలో నిర్వహించిన 18 మెట్ల పడిపూజా కార్యక్రమానికి నారాయణఖేడ్, జహీరాబాద్, ఝరాసంగం తదితర ప్రాంతాలకు చెందిన అయ్యప్ప దీక్షాపరులు చేరుకుని భక్తి శ్రద్దలతో 18మెట్ల పడిపూజలను అయ్యప్పస్వామిని స్మరిస్తూ నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులకు భక్తిసాగరంలో ముంచాయని చెప్పవచ్చు. పూజా కార్యక్రమాల అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు బర్లశ్రీనివాస్‌రెడ్డి బిక్షను అందచేశారు. కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు గురుస్వాములు, కన్యస్వాములు రాజశేఖర్‌రెడ్డి స్వామి, శ్రీనివాస్‌రెడ్డి స్వామి, సంతోష్‌రెడ్డిస్వామి, విఠల్‌రెడ్డి స్వామి, పాండురంగారెడ్డి స్వామి, సిద్దారెడ్డి స్వామి, సిహెచ్ సిద్దారెడ్డి స్వామి, చంద్రశేఖర్‌స్వామి, పండరి స్వామి, ఈశ్వర్‌రెడ్డి స్వామి, రాజేశ్వర్‌రెడ్డి స్వామి, సదానందం స్వామి, నర్సింలు స్వామితో పాటు భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు



దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మండల పరిదిలోని పెద్దచింతకుంట గ్రామ శివారలోని లోగోస్ గాస్పెల్ మినిస్ట్రీస్ చర్చిలో గురువారం పాస్టర్ హనోక్ కృష్ణ , హెబ్సిబా రేణుక ల అద్వర్యంలో పాస్టర్ల సమక్షంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలను జరుపుకున్నారు. అంతేగాక పాస్టర్ హనోక్ కృష్ణ అద్వర్యంలో ఈ వేడుకలకు హాజరైన రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ లచేతుల మీదుగా పేదలకు బట్టలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈక్రిస్టమస్ పండగను క్రైస్తవులంతా భక్తి బావనతో ఘనంగా జరుపుకోవాలన్నారు .రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్‌లకు పెద్దపీఠవేసి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ఏసుక్రీస్తు బోదనలు అందరు పాటించి ఆయన చూపిన శాంతి మార్గంలోపయనించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి, నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీ యాదవ్‌లతో పాటు పాస్టర్ హనోక్ కృష్ణ , హెబ్సిబా రేణుక , ఫాస్టర్లు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**అల్లాదుర్గం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రైతు కల్లాల నిర్మాణానికి వినియోగించిన రూ. 151 కోట్లను తిరిగిచెల్లించాలంటున్న కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు అన్ని జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశించడం జరిగింది. కావున బిజెపి కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరికి నిరసనగా ఉన్న శుక్రవారం నాడు ఉదయం 10 గంటలకు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరిగే నిరసన కార్యక్రమంలో అన్ని మండలాల జెడ్పిటీసీలు ఎంపీపీలు మార్కెట్ కమిటీ రైతు బంధు కమిటీ, ఆత్మకమిటీ చైర్మన్‌లు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులతో కలిసి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

### నో లైసెన్స్ నో మ్యూజిక్

డిసెంబర్ 2022లో ఎలాంటి అనుమతి తీసుకోకుండా సంగీతాన్ని వాణిజ్య అవసరాల కోసం ఉపయోగిస్తున్న వ్యక్తిగత సంస్థలపై అగ్రహం వ్యక్తం చేసింది. గౌరవ బాంబే హైకోర్టు ముందుస్తు అనుమతులు తీసు కోకుండా ఫోనోగ్రాఫిక్ పెర్ఫార్మెన్స్ లిమిటెడ్ కాపీరైట్ రక్షిత సౌండ్ రికార్డింగ్లను ఉపయోగించరాదంటూ తీర్పు చెప్పింది. ఇప్పుడు ఇదే తీర్పు ప్రసిద్ధ వాణిజ్య సంస్థలైనటువంటి హోటల్స్, రిసార్ట్స్ లాంజెస్ పబ్స్ క్లబ్స్ బార్స్ మొదలైనవాటిని కూడా వర్తిస్తుందని తేల్చిచెప్పింది.

# బిల్లులు చెల్లించకుండా.. మళ్లీ పనులంటే ఎలా?

## అధికారుల పనితీరుపై సర్పంచుల ఆగ్రహం

**అల్లాదుర్గం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** లక్షల రూపాయల పనులు చేశాం... వాటికే బిల్లులు రాలేదు... మళ్లీ పనులు చేయాలంటే.. ఎలా చేస్తారని అల్లాదుర్గం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అంజి యాదవ్ ఆరోపించారు. గురువారం నాడు జరిగిన అల్లాదుర్గం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అనిల్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అంజి యాదవ్ మాట్లాడుతూ అల్లాదుర్గంలో ఇప్పటికే వివిధ రకాల అభివృద్ధి పనులు చేసి తొమ్మిది నేలలు కావస్తున్న ఇప్పటికి బిల్లులు లేవని, ఈ పనులకు వడ్డికి తెచ్చిన రూపాయలతో పనులు చేయిస్తే ఆ బిల్లులు రాకముందే మళ్లీ పనులు చేయాలని సర్పంచ్‌లపై ఒత్తిడి తీసుకురావడం ఏమిటని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ పనులు చేయాలంటే సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకొనే పరిస్థితి నెలకొందన్నారు. గడిపెద్దపూర్ పాఠశాలలో 230 మంది విద్యార్థులు 5 మంది ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తున్నారని, ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని 4 గురు విద్యార్థులు ఉన్న మందాపూర్ గిరిజన పాఠశాలకు డిప్టెషన్‌పై పంపడంతో ఈ పాఠశాల విద్యాబోధన కుంటుపడుతుందని, అధికారులు స్పందించి గడిపెద్దపూర్ పాఠశాలలో ఉపాధ్యాయుల నియామకం చేయాలని లేని ఎడల సోమవారం నాడు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులతో కలిసి పాఠశాలకు తాళంవేసి పెద్దఎత్తున్న ధర్నా నిర్వహించనున్నట్లు ఆ గ్రామ ఎంపిటీసీ విఠల్‌రెడ్డిహెచ్చరించారు. మండలంలో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లు కాలిపోతే మరమ్మత్తుకోసం పాపన్నపేటకు పపించడం ఏమిటని అల్లాదుర్గం, రేగేడ్, టేక్మాల్,



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ శ్రీనివాస్ గౌడ్

పెద్దశంకరంపేట మండలాలకు కలిపి అల్లాదుర్గంలో విద్యుత్ మరమ్మత్తుల సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లాదుర్గంలో సబ్‌డివిజన్ కార్యాలయం ఏర్పాటు అయినట్లు అయితే ఈ కేంద్రం అల్లాదుర్గంలోనే ఉంటుందని ఇంఛార్జ్ విద్యుత్ ఏఈ నవాజ్ తెలుపగా ఉన్నత అధికారులతో మాట్లాడి సబ్ డివిజన్ ఏర్పాటుకు అయ్యేవిధంగా చూస్తామని ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెలికమ్ ఆడ్వైజర్ డి కాశీనాథ్, అల్లాదుర్గం పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, ఎంపిడివో విజయ్‌భాస్కర్‌రెడ్డి, తాహసిల్దార్ తులసీరాం, పిఆర్‌డిప్యూటి ఈఈ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ దివ్యజ్యోతి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, సంబంధింత ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సిబిసి చైర్మన్ శ్రీ హన్సరాజ్ గంగారామ్ ఆహిర్‌కు ఎంపి వినతి

## వీరశైవ లింగాయత్‌లను ఓబిసిలో చేర్చాలి

**సదాశివపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్‌ల ముద్దుబిడ్డ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శివశ్రీ బిబిపాటిల్ గురువారం డిల్లిలో వీరశైవ లింగాయత్‌లను ఓబిసిలో చేర్చడానికి ప్రక్రియ వేగవంతం చేయాలని తను మర్యాదపూర్వకంగా పూల బుకేను అందజేసి అనంతరం లిఖిత పూర్వకంగా వినతి పత్రం అందజేసినట్లు ఎంపి బిబిపాటిల్ తెలిపారు. తన విన్నపాన్ని జాతీయ బిసి కమీషన్ ఎన్‌సిబిసి చైర్మన్ శ్రీ హన్సరాజ్ గంగారామ్ ఆహిర్ సానుకూలంగా స్పందించారు. తొందరలో చేర్చే విధంగా కృషి చేస్తానని తెలిపారని ఎంపి బిబిపాటిల్ తెలిపారు. అతి తొందరోనే మనకు ఓబిసి వచ్చే విధంగా కృషి చేస్తున్న మన పార్లమెంట్ సభ్యులకు సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్, ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శాంతినికేతన్ విద్యాలయంలో గణిత శాస్త్ర దినోత్సవం



గణిత శాస్త్ర దినోత్సవంలో విద్యార్థుల దృశ్యం

**సదాశివపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయలో గణిత పితామహుడైన శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు పలు రకాల గణిత శాస్త్రనికి సంబంధించిన ప్రయోగాలను తయారు చేసి గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలిపటేల్ అరవింద మాట్లాడుతూ గణితం పురాతన కాలం నుండి మానవ జీవితం మొదలైనప్పటి నుండి గణితం ఉన్నప్పటికి నూతన సాంకేతిక విద్యా విధానానికి అవసరమైన భంగిమల్లో రకరకాల పద్దతుల్లో విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధనకు అవసరమైన సులభ పద్దతిలో విద్యార్థులు నేర్చుకునేందుకు రకరకాల గణిత పద్దతులను కనుగొన్న విద్యారంగానికి ఆదర్శప్రాయుడు శ్రీనివాస రామానుజం జయంతిని విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషమన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పృధ్వీరాజ్



రైలతులతో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు పృధ్వీరాజ్

**సదాశివపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృధ్వీరాజ్ గురువారం మాచిరెడ్డిపల్లి గ్రామంలో రైతులతో మాట్లాడుతూ జరగబోయే రైతు దినోత్సవాన్ని పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు లేనిదే రాజ్యం లేదని, రైతు తలచుకుంటే రాజ్యాలు కూలుతాయన్నారు. రైతులతో ప్రభుత్వాలు ఆట అడుకుంటున్నారన్నారు. రైతులు మేలుకుని సంఘటితం కావాలని రైతుల పంటలు నష్టపోయిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రైతులకు కోరారు. ఈ సమావేశంలో రైతులు మహేష్, జలీల్, మల్లేశం, కుమార్, సత్యన్న, నర్సిములు, జానిమియా, గోపాల్, మొగులయ్య, ప్రసాద్, వెంకటేశం, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



అంతారం జెడ్పిహెచ్‌ఎస్‌లో రామానుజన్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా రామానుజన్ జయంతి

**సంగారెడ్డి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** జాతీయ గణిత దిన్సోవాన్ని పురస్కరించుకొని గణిత శాస్త్ర పితామహుడైన శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా మునిపల్లి మండలం అంతారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి, ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గురువారం నాడు మండల పరిధిలోని తాటిపల్లి గ్రామంలో గల యునైటెడ్ పాఠశాల ఆవరణలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి ఎంఈఓ దశరథ్, తాటిపల్లి ఎంపీటీసీ స్వప్నభాస్కర్, రైతు సమితి మండల అధ్యక్షులు పరుశురాం గౌడ్, పాఠశాల కరస్పాండెట్ తాటిపల్లి మల్లేశం లు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు గణితానికి సంబంధించిన ప్రాజెక్టులు స్వయంగా తయారు చేసి వాటిపై క్లుప్తంగా వివరించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవి ఉన్నత శిఖిరాలకు ఎదగాలని వారు అన్నారు.

### తడ్కల్ ప్రాథమికోన్నత పాఠశాలలో ..



గణితానికి సంబంధించి ఆకృతులను తిలకిస్తున్న దృశ్యం

**కంగ్టి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా విద్యార్థినీ, విద్యార్థులు గణితశాస్త్రనికి సంబంధించి ప్రాజెక్టులు వారి చేతులతో తయారు చేసి తోటి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రహిమోద్దిన్ మాట్లాడుతూ పిల్లలకు గణితంపై అనేక రకాల సూచనలు వివరించి గణితంపై ప్రతి ఒక్కరు దృష్టిసారించి గణితశాస్త్రన్ని నేర్చుకొని పై స్థాయిలో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అదే విధంగా గ్రామసర్పంచ్ గడ్డపు మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసినటువంటి ఆకృత్యాలను చూసి వారిని అభినందించారు. గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీకాంత్, కో-ఆప్షన్ సభ్యులు హైమద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కంగ్టి మండల పరిధిలోని నాగన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో రామానుజన్ జన్మదినాన్ని ప్రధానోపాధ్యాయుడు సంగ్‌శెట్టి ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయునికి శాలువాలతో సన్మానించారు.

## మెడ్వాన్ స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో పార్కర్ హన్నీఫిన్ సమావేశం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పార్కర్ హన్నీఫిన్ వారి సహకారంతో సంగారెడ్డిలోని మెడ్వాన్ కార్యాలయంలో మోడల్ స్కూల్ కాన్సెప్ట్ భాగంగా 9 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కమ్యూనిటీ మెబిలైజేషన్ ఆఫీసర్ వెంకటేశం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయుటకు మెడ్వాన్ సంస్థ సహకారం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలే కాక సమాజ తోడ్పాటు కూడా ఉండాలని అన్నారు. మెడ్వాన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పార్కర్ హనీఫిని వారి సహకారంతో పాఠశాలల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు. కమ్యూనిటీ మెబిలైజేషన్ ఆఫీసర్ వెంకటేశం, మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి, సిడబ్ల్యూసి మెంబర్ జి వెంకటేశం, చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ మహాజీబ్, చైల్డ్ సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పార్కర్ సిబ్బంది శ్రీలక్ష్మి, వల్లి తదితరులు పాల్గొన్నారు.

# తండాల రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు : ఎమ్మెల్యే

**నర్సాపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని గ్రామాలకు గిరిజన తండాలకు రోడ్ల అభివృద్ధికి గాను 83 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, నియోజకవర్గ అభివృద్ధికి పార్టీల కతీతంగా అందరు సహకరించాలని ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్‌లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో నర్సాపూర్ మండల సాదారణ సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్ అధ్యక్షతనలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మదదన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హాయాంలో గ్రామాలకు తండాలకు బిటి రోడ్లు నిర్మాణానికి 83 కోట్ల నిదులు మంజూరయ్యాయని తెలిపారు. అంతేగాక మండల పరిధిలో 9 గ్రామ పంచాయతీలకు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు కూడ నిధులు మంజూరయ్యాయన్నారు. ఇదిలా వుండగా సిసి రోడ్ల నిర్మాణాలకు సైతం నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు పార్టీల కతీతంగా అందరు సహకారించాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో బిటి రోడ్ల పై ట్రాక్టర్ల కేజీవిల్స్ నడపడంతో ఈ రోడ్లన్ని పాడవుతున్నాయని అన్నారు. ఈట్రాక్టర్ల కేజీవిల్స్ నడపనీయకుండా ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులు సహకరించి కేజీవిల్స్ ను నడపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నర్సాపూర్ పట్టణంతో పాటు మండలంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడటానికి కృషి చేస్తానని చెబుతూ ఇందుకు అందరు సహకారంఅందించాలని కోరారు. నర్సాపూర్ పట్టణం మీదుగా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి

నాలుగు లైన్‌ల జాతీయ రోడ్డు అయినందున ఈ రోడ్డు పైన వాహానాలు వేగంగా వెళుతూ అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదాల నివారణకు ప్రధాన రోడ్డులోని చిన్నచింతకుంట, పెద్దచింతకుంట, రెడ్డిపల్లి గ్రామాల బస్ స్టేజీల వద్ద రోడ్డుకు డివైడర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో కొంత వరకైనా ఈ ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. మండలంలో విద్యుత్ సౌకర్యం కోసం ఎంపిటిసీలు అడుగగా విద్యుత్ నిరంతర సరఫరా కోసం అవసరమైనన్ని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు, గిరిజన తండాలు అభివృద్ధి చెందాయని ఇందకు అందరి సహకారం ఉండాలని పేర్కొంటు పార్టీ ల కతీతంగా అందరు అభివృద్ధిలో బాగస్వాములై నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిని చేస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెల్లడించారు.



మిరపపంటను పరిశీలిస్తున్న అగ్రికల్చర్ ఇన్పుట్ డీలర్లు

### వరి, మిరప పంటలను పరిశీలించిన

## అగ్రికల్చర్ ఇన్పుట్ డీలర్లు

**జోగిపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** డిప్లమా ఇన్ అగ్రికల్చరన ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్‌కు సంగారెడ్డి జిల్లాలో జరుగు తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా క్షేత్రప్రదర్శన నిమిత్తం గురువారంనాడు మండల పరిధిలోని దానంపల్లిలో వరి, మిరప పంటలను వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి అగ్రికల్చర్ ఇన్పుట్ డీలర్లు పరి శీలించారు. రైతుశిక్షణ కేంద్రం సంగారెడ్డి వ్యవసాయాధికారి శ్రీనివాస్, డిఏఇఎస్ఐ ఫెసిలిటేటర్ గులాబ్ మెహబూబ్‌ల ఆధ్వర్యంలో నలభైమంది డీలర్లు ఈ క్షేత్ర ప్రదర్శనలో పంటలను పరిశీలించారు. ఇందులో యాజ మాన్య పద్ధతులను డీలర్లకు వివరించటం జరిగింది. అంతేకాకుండా రైతులు పాటించవలసిన సమగ్ర సస్యరక్షణ, విత్తన, ఎరువుల మోతాదులు, రసాయనిక ఎరువుల వాడకంపై కట్టడి, భూమిలోని సేంద్రీయ కర్బనశాతం పెంచడానికి పాటించాల్సిన పద్ధతులు తదితర విషయాలను డీలర్లకు వివరించటం జరిగింది. అంతకుముందు వారు జోగిపేటలోని విత్తన అభివృద్ధి కేంద్రం, విత్తన ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అందోలు వ్యవసాయశాఖ అధికారి విజయరత్న, ఉద్యా న అధికారి కీర్తిక్రిష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు అనిత, శ్రీకర్, రైతులు మల్లేశం, పోచయ్య, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మెథడిస్ట్ టౌన్ చర్చిలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు



మెథడిస్ట్ టౌన్ చర్చిలో ఫ్రీ కిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు

**సంగారెడ్డి, డిసెంబరు 22, ప్రభాతవార్త:** పట్టణంలోని బ్యాంక్ కాలనీలోని మెథడిస్ట్ టౌన్ చర్చిలో బుధవారం రాత్రికి ఫ్రీ క్రిస్మస్ వేడు కలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, టిసిసిసి సభ్యులు వై నరోత్తంలు ఉత్స వాల్లో పాల్గొన్నారు. వేడుకలను పురస్కరించుకుని చర్చి ఆవరణలో క్రీస్తు జననం, క్యాండిల్ లైట్ సర్వీస్, కేక్ కటింగ్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరనీయమని, క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యక్రమ కమిటి చైర్మన్ బాయ్ కట్ట సామేల్, పాస్టర్ సంజీవ్‌రావు, శాంతి కుమారి, సండే స్కూల్ సూపరింటెండెంట్ వై శిరీష, నాన్సీ నీరజ, కమిటి సభ్యులు కె నవీన్‌కుమార్ స్వామిదాస్, కె రవికుమార్, రతన్ రాజ్, డాక్టర్ శ్యామ్‌రావు, ఎస్ బాగయ్య, వి సునీల్‌కుమార్, వై రోషన్ మోజస్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్జాపూర్ పిహెచ్‌సిలో సెమి క్రిస్మస్



సెమి క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

**న్యాల్‌కల్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి)లో గురువారం సెమి క్రిస్మిస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని ఆస్పత్రి మహిళా బాధ్యులు పట్టు వస్త్రాలతో ఆస్పత్రికి చేరుకుని హర్షద్వానాల మధ్య క్రిస్మిస్ కేక్‌ను కట్ చేశారు. కేక్‌ను ఒకరికి ఒకరు తినిపించుకుని పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రిస్మిస్ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా, పిహెచ్‌సి బాధ్యులు డాక్టర్ రామ్‌జీ, డాక్టర్ నరేందర్, పిహెచ్‌ఎన్ శామల, ఎంపిహెచ్‌ఇఓ మల్కాపురం మల్లికార్జున్, ఎంపిహెచ్‌ఎస్ ఎన్ చండీదేవి, హెచ్‌ఏ లలిత తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్లకు గౌరవ వేతనం అమలు హర్షణీయం



ఇంద్రసేనారెడ్డి

**జగదేవ్‌పూర్, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల చైర్మన్లకు వివిధ స్థాయిలలో గౌరవ వేతనం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురు వారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల జగదేవ్‌పూర్ మండల పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి కెసిఆర్ రైతుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుబాంధవునిగా నిలుస్తున్నారని, అందులో భాగంగా పిఎసిఎస్ చైర్మన్లకు గౌరవ వేతనాలు అందించడం సంతోషకర విషయం అన్నారు. పిఎసిఎస్ సంఘాల అభివృద్ధికి కృషి చేస్తామని, రైతులకు అన్ని రకాల రుణాలు అందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నామని, మున్ముందు రైతులకు సంఘం ద్వారా అనేక సేవలు అందిస్తామని అన్నారు.

## ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

### జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు నిర్మల

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** జిల్లాలో ఓటరు జాబితాను పారదర్శకంగా పకడ్బందీగా రూపొందించాలని సంగారెడ్డి జిల్లా ఎలక్ట్రోరల్ రోల్ పరిశీలకులు నిర్మల అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోన గ్రీవెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్‌తో కలిసి ఎస్ఎస్ఆర్-2023 కి సంబంధించిన యాక్టివిటీస్, జిల్లాలో ఓటరు జాబితాలో సవరణలు, మార్పులు, చేర్పులు తొలగింపులు తదితర అంశాలపై ఈఆర్‌వోలు, ఏఈఆర్‌ఓలతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఆయా దరఖాస్తులను డిస్పోజల్ ఏ విధంగా చేశారు. ప్రాపర్‌గా చేశారా అన్న విషయాలపై ఆరా తీశారు. డెత్ కేసుల విషయంలో ఓటర్ జాబి తాలో అన్ని అప్డేట్ చేయాలన్నారు. బిఎల్‌వోలు ఆయా గ్రామాల్లో క్షేత్ర పరిధిలో పరిశీలించి, చనిపోయిన వారి వివరాలు, మరణ ధ్రువీకణ, ఇతర వివరాలను సంబంధిత కుటుంబం నుండి గాని గ్రామ పంచాయతీ నుండి గాని సేకరించాలన్నారు. జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లాలో ఫారం 6, 6ఏ, 7, 8 లకు సంబంధించి 51,905 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 42,579 దరఖాస్తులను ఆమోదించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్వీప్ నోడల్ ఆఫీసర్ సురేష్ మోహన్, మెదక్ ఆర్‌డిఓ సాయిరాం, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఏఈఆర్‌వోలు, కలెక్టరేట్ ఏవో, ఎన్నికల విభాగపు సూపరిండెంట్ పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సంబరాలు

### క్రిస్మస్ ఆనందాన్ని పంచేందుకు సిద్ధం

అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ ఖ్యాతిగడించిన వండర్లా హాలీడేస్ లిమిటెడ్ క్రిస్మస్ సంబరాలను వండర్లా హైదరాబాద్ వద్ద తేదీ 24 డిసెంబర్ నుంచి జనవరి ఒకటవ తేదీ వరకు నిర్వహించబోతుంది. వారం రోజుల పాటు జరిగే ఈ వేడుకలల్లో లైవ్‌షోస్, సీజనల్ స్వీట్లు మరియు ట్రీట్స్ పండుగ అలంకరణలు ప్రకాశవంతమైన విద్యుత్ దీపాలు ఫుడ్ ఫెస్ట్ వినో దక్రీడలు డీజే ప్రత్యేక ప్రదర్శనలు మరియు మరెన్నో భాగంగా ఉంటాయి. వీటితో పాటుగా 45కు పైగా రైడ్స్ వండ ర్లాను అన్ని వయ సుల వారికి అత్యుత్తమమైన ఒన్‌డే డెస్టినేషన్గా మారుస్తాయి. క్రిస్మస్ సంతోషాన్ని మరింతగా విస్తరించేందుకు వండర్లా ఇప్పుడు ఎర్లీబర్డ్ ఆఫర్ ప్రకటించింది.